**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   బుధవారం 30 అక్టోబర్ 2024   పేజీలు : 4 వెల : 2.00


## తెలంగాణకు గుడ్ న్యూస్..

### రాష్ట్రంలో హార్ట్ స్టంట్ తయారీ పరిశ్రమ ప్రారంభించిన ప్రధాని మోడీ



**మన వార్త** సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్ మెడికల్ డివైజ్ పార్క్ లో హార్ట్ స్టంట్లు తయారు చేసే పరిశ్రమను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో హార్ట్ స్టంట్ల తయారీ పరిశ్రమ ను ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, హార్ట్ స్టంట్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. మెడికల్ డివైజ్ పార్కుకు మరిన్ని పరిశ్రమలు రావాలని, మెడికల్ డివైజ్ ఎక్విప్ మెంట్ లో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. పెద్దలకు రూ. 5 లక్షల ఆరోగ్య బీమా షురూ:దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పై బడిన వారందరికీ రూ. 5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య పరికరాలు, బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి చేసే కంపెనీలకు సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకం(పీఎల్ఐ)ను అమలు చేస్తోంది. ఈ స్కీం కింద ఐదు ప్రాజెక్టులకు ప్రధాని మోడీ పచ్చజెండా ఊపారు. దేశంలోని గర్భిణులు, 16 ఏళ్లలోపు బాలలకు 12 వ్యాక్సిన్లను అందించే సమాచారాన్ని ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేసే ప్రత్యేక 'యూ–విన్' పోర్టల్‌ను మోడీ ప్రారంభించారు.

## పోలీసులకు తెలంగాణ ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్




రాష్ట్రంలో బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళనల వేళ పోలీసులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్?ల బడ్జెట్ రూ. 182.48 కోట్ల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఆర్థిక శాఖ మంగళవారం (అక్టోబర్ 29) ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, పోలింగ్ సిబ్బందికి సరెండర్ లీవ్?ల బడ్జెట్ రూ. 182.48 కోట్ల మొత్తాన్ని మంజూరు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. సీఎం, డిప్యూటీ నిర్ణయానికి అనుగుణంగా పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్?లకు సంబంధించిన బడ్జెట్?ను ప్రభుత్వం భారీ స్థాయిలో విడుదల చేసింది. ఎంతోకాలంగా పోలీస్ సిబ్బంది ఎదురుచూస్తున్న సరెండర్ లీవ్?లకు సంబంధించిన బడ్జెట్?ను విడుదల చేయడంపై పోలీస్ అధికార సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. మరోవైపు మిగిలిన బకాయిలను దశలవారీగా త్వరితగతిన మంజూరు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## కేంద్ర ప్రభుత్వ జాప్యంతో రైతులకు నష్టం: మంత్రి పొన్నం



హుస్నాబాద్ రూరల్ కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జాప్యం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని, కేంద్రంలో ఉన్న రాష్ట్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 322 పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం పోతారం (ఎస్) గ్రామ పరిధిలోని ఆర్ కే జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాటన్ కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వం నిర్దేశనలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ పర్యవేక్షణ లో దేశ వ్యాప్తంగా కాటన్ కొనుగోలు చేస్తున్నారని, మౌలిక వసతుల కల్పన అడ్మినిస్ట్రేషన్ సహకారం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎక్కడ కూడా రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువగా అమ్ముకునే పరిస్థితి రావద్దని అన్నారు. పత్తి కొనుగోలు క్రయ విక్రయాలు ఎక్కడ ఇబ్బంది పడకుండా కేంద్రం కొనుగోలు కేంద్రాలు పెంచాలన్నారు. సెప్టెంబర్ వరకు పత్తి కొనుగోలు కొనసాగుతుందన్నారు. పత్తిలో తేమ శాతం 8 లోపు ఉంటే రూ. 7500 ధర ఉంటుందన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలోని అన్ని సెంటర్లలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లా కలెక్టర్లకు విజ్ఞప్తి చేస్తున్నా, ధాన్యం పత్తి కొనుగోలు కి సంబంధించి ఎక్కడ ఇబ్బంది కలగద్దని అన్ని రకాలుగా పర్యవేక్షణ జరుగుతుందని చెప్పారు. స్థానిక నాయకత్వాన్ని కోరుతున్న మీ గ్రామంలో రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలిగిన ప్రభుత్వ అధికారులతో చర్చించాలని సూచించారు. రైతులకు ఇబ్బంది కలిగితే మీదే బాధ్యత అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల దగ్గర సేకరించిన వడ్ల పేరు మీద రూ. 20 వేల కోట్ల విలువైన ధాన్యం ఇవ్వక డబ్బు కట్టక పెండింగ్ లో ఉందన్నారు. దీంతో ధాన్యం కొనుగోలుపై మిల్లర్ల కేటాయింపు జరగలేదన్నారు. జీరో డ్యూ ఉండి ప్రభుత్వానికి మంచిగా చెల్లించిన వారి కేటాయింపు జరుగుతుందన్నారు. డిఫాల్ట్ ఉన్న మిల్లర్లకు ధాన్యం కేటాయింపు చేయడం లేదన్నారు. మిల్లు కేటాయించలేదు అనే పేరు మీద ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆగదన్నారు. పార్టీలకు అతీతంగా రైతులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో , జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి , మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడి నిర్లక్ష్యానికి 11 నెలల బాలుడి మృతి...




**–హాస్పిటల్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన.**

**జమ్మికుంట అక్టోబర్ 29( మన వార్త ప్రతినిధి):**

వైద్యుడు నిర్లక్ష్యానికి 11 నెలల బాలుడు మృతి చెందినట్లు బాలుడి తల్లిదండ్రులు ఆరోపించారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన సూరం నరేష్ స్నేహ దంపతుల కుమారుడు అయాన్స్ 11 నెలల బాబుని రెండు రోజుల క్రితం వైద్య చికిత్స కోసం పట్టణంలోని వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు తీసుకొని వచ్చారు. ఆసుపత్రిలో బాలుని అడ్మిన్ చేసుకున్నారు. సోమవారం అర్ధరాత్రి హాస్పిటల్ లో ఉండగా బాబుకు విషమంగా ఉందని సదరు వైద్యుడు దేవేందర్ రెడ్డి కి సమాచారం ఇచ్చినప్పటికీ రాకుండా నిర్లక్ష్యం చేయడంతో తన బాబు పరిస్థితి విషమంగా మారిందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. చాలా సేపటి తర్వాత వచ్చిన వైద్యుడు బాబును హనుమకొండ ఆసుపత్రికి తీసుకు వెళ్ళమని చెప్పగా అమృత హాస్పిటల్ కు తీసుకువెళ్లగా చనిపోయినట్లు ఒక గంట ముందు బాబును తీసుకుని వస్తే బ్రతికుండే వాడని వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టర్ నిర్లక్ష్యం వల్లే మా బాబు మృతి చెందాడని హాస్పిటల్ వద్ద ఆందోళన దిగారు. సకాలంలో స్పందించి వైద్యుడు చికిత్స అందించినట్లయితే తన బాబు మరణించేవాడు కాదని, నాలుగు రోజుల తర్వాత బాబు పుట్టినరోజు ఉందని ఆ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని అనుకున్న సమయంలోనే కుమారుడు కానరాని లోకాలకు పోవడం పట్ల తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి. మొదటి పుట్టినరోజు ఘనంగా చేస్తననుకుంటే అప్పుడే నూరేళ్ళు నిండాయ కొడుకా అంటూ తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించింది . విషయం తెలుసుకున్న పట్టణ సిఐ వర%శీ%గంటి రవి హాస్పిటల్ కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతి చెందిన బాలుడిని పోస్టుమార్టం నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జమ్మికుంట సీఐ వర%శీ%గంటి రవి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వైద్యుడి వివరణ కోసం ప్రయత్నించగా వైద్యుడు అందుబాటులోకి రాలేదు.

## ఆమె చదువు బాధ్యత ప్రభుత్వానిదే..

## గిరిజన బిడ్డకు సీఎం భరోసా



ఆ గిరిజన బిడ్డ కల నెరవేర్చే బాధ్యత ప్రజా ప్రభుత్వానిదేనని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ప్రభుత్వ విద్యాలయాలలో చదువుకొని నీట్ లో సీటు సంపాదించిన ఓ గిరిజన బాలిక. ఆర్థిక స్థోమత కారణంగా చదువు మధ్యలోనే ఆపివేయాల్సి వస్తున్నది. దీంతో ఆ తల్లిదండ్రులు దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమ బిడ్డ డాక్టర్ అయ్యేందుకు సహకరించాలని కోరారు. దీనికి సంబంధించిన వార్తను ఓ నెటిజన్ ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ..డాక్టర్ కావాలని కోరుకుంటున్న ఆ బాలికకు భరోసా ఇస్తూ స్పెషల్ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా.. కుమురం భీం జిల్లా, జైనూరు మండలం, జెండాగూడ గ్రామానికి చెందిన గిరిజన బాలిక, చదువుల తల్లి సాయిశ్రద్ధ అంశం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. డాక్టర్ కావాలన్న ఆ అమ్మాయి కల నెరవేర్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ, అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):** సిరిసిల్ల పట్టణంలో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు,ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికారు,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నూతన మండలానికి మల్లయ్య చేసిన సేవలు అభినందనీయం



**అక్టోబర్ 29 న్యూస్ తెలంగాణ ప్రతినిధి** ఆయనకు పదవీ విరమణ కార్యక్రమంలో పూలమాల శాలువాతో ఘన సన్మానం.మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్ కడ్తాల్ మండలంలో ఎంపీడీవో ఆఫీస్ లో అటెండర్ గా పనిచేసే ఈరోజు పదవీ విరమణ పొందుతున్న కోశిక మల్లయ్య దంపతులకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలానికి మల్లయ్య మరవలేనివని అభినందించారు. అలాగే కడ్తాలపై ప్రేమ ఉంటే రానున్న రోజుల్లో కూడా తను ప్రభుత్వ ఉద్యోగులకు కాకుండా సాధారణ వ్యక్తిగా సేవలను అందించాలని కోరారు. మల్లయ్య పలకరింపు ప్రేమ అనురాగాలను నింపేవని అన్నారు. మల్లయ్య పలకరింపు కుటుంబంలో సభ్యుడిలా పలకరించేవాడని తెలిపారు. మల్లయ్య ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో భగవంతుడు ఆయనను నిండు నూరేళ్ల ఆయిస్తున్న ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత ఎంపీ ఓ విజయ్ కుమార్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు బాబా అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**మహబూబ్ నగర్. అక్టోబర్ 29. (మన వార్త ప్రతినిధి ) :** మహబూబ్ నగర్ పట్టణంలో వెంకటేశ్వర కాలనీ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంక్ రీజినల్ హెడ్ ఆర్. సత్యనారాయణ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్. డాక్టర్. నటరాజ్ . రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ అవేర్నెస్ వీక్ 2024 నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉ ందన్నారు యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ సిబ్బంది రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉ ందన్నారు అవేర్నెస్ వీక్ 24 గురించి సలహాలు సూచనలు సిబ్బందికి వివరించారు. రెడ్ క్రాస్ చైర్మన్. నటరాజ్ మాట్లాడుతూ తల సేమియా పిల్లలను ఆదుకోవడం అందరి బాధ్యత అన్నారు జిల్లాలో 173 మంది తల సేమియా బాధితులు ఉన్నారని వారి ప్రాణాలకు తరచుగా రక్తం అందించవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి యువత రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ బి శ్రీనివాసమూర్తి. విజిలెన్స్ అధికారి. ప్రసన్న లంక .ఇతర అధికారులు యూనియన్ బ్యాంకు సిబ్బంది. రెడ్ క్రాస్ మేనేజర్ నరసింహ రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో మొత్తం 27 బ్లడ్ యూనిట్లు సేకరించామన్నారు.

## బౌరంపేటలో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**దుండిగల్ (మనవార్త ప్రతినిధి రాజు ) అక్టోబర్ 29** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ 20వ వార్డులోని జెఎన్ఎన్ యుఆర్ఎం లక్ష్మీ నగర్ కాలనీలో కౌన్సిలర్ మురళి యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మున్సిపల్ చైర్ పర్సన్ శంబీపూర్ కృష్ణవేణి క్రిష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ శివారు ప్రాంతాలలో కొత్త కొత్త కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని, జనాభా అభివృద్ధికి అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డిల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, సలహాదారులు కామేశ్వర్ రావు, కాలనీ వాసులు లక్ష్మణ్, శ్యామ్, బాబీ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏవిఓపిప వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణ



**వేములవాడ, అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాయిపల్లి యందు ఏవిఓపిఏ అవొపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో దాతలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారంతో 40 మంది విద్యార్థులకు సుమారు 50 వేల రూపాయలు విలువైన క్రీడా దుస్తులు,షూస్, టై, బెల్ట్,ఐడి కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆనంద రెడ్డి విద్యార్థులు చదువుతోపాటు ఆటలకు ప్రాముఖ్యత ఇచ్చినప్పుడే శారీరక మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సదానందం గారు మాట్లాడుతూ దీపావళి కానుక గా విద్యార్థులకు క్రీడా దుస్తులు మరియు ఇతర వస్తువులు ఇచ్చిన దాతలకు ఉ పాధ్యాయులకు, ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన వేములవాడ ఏవిఓపిప వేములవాడయూనిట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సదానందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేష్మ ,13 వ వార్డ్ కౌన్సిలర్ గడ్డమీద లావణ్య శ్రీనివాస్, అవొపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ ప్రధాన కార్యదర్శి ఆమెటి శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ మద్ది సత్యనారాయణ, ఉపాధ్యాయులు ప్రసాద్ లక్ష్మణ్ శ్రీనివాస్ రామస్వామి నీరజ కవిత రాణి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి..



**వేములవాడ, అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో మరణించిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పీర్ మహ్మద్ గారి చెల్లెలు,సాబేరా బేగం, రాజన్న ఆలయ రిటైర్డ్ ఉద్యోగి ,వెలిచాల రాంచందర్ రావు వారి కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న, నరాల దేవేందర్, పులి రాంబాబు, వెంగళ శ్రీకాంత్ గౌడ్,పిల్లి శ్రీనివాస్,అన్వర్,నరేందర్,మహేష్,గణేష్, శీలం విజయ్ యాదవ్,అజయ్ తదితరులు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్..



**వేములవాడ, అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పీర్ మహమ్మద్ వాళ్ళ చెల్లె సాబేరా బేగం అనారోగ్యంతో మృతి చెందింది వారి కుటుంబాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించారు.వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ నాయకులు అక్రమ్ తదితరులు ఉన్నారు.

## సింగరేణిలో ఉద్యోగం సాధించినమహిళాఆణిత్యం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 29( మన వార్తా ప్రతినిధి)** సుజాతనగర్ మండలం సుజాతనగర్ బహుజన ఉద్యమ నాయకుడు వేల్పుల భాస్కర్ కుమార్తె వేల్పుల నందిని సింగరేణిలో ఉద్యోగం సాధించిన తీరు అమోఘమైనది ఎంతో కష్టపడి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేస్తూ సావిత్రిబాయి పూలే వారసత్వాన్ని పునుగు పుచ్చుకొని విద్య పట్ల సముచితమైన గౌరవంతో ఎంతో కష్టపడి చదివి సింగరేణిలో ఉద్యోగం సాధించిన ఆణిముత్యం సుజాతనగర్ మండల నివాసిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ నివాసి వేల్పుల భాస్కర్ స్వతగా తాను ఆటో డ్రైవరు తానుకు ఇద్దరు పిల్లలు కుమారుడు సంతోష్ కుమార్తె నందిని తానుగొప్ప చదువు చదువుకపోయినా తన పిల్లలకు విద్యను అందించాలని దృఢ సంకల్పంతో బాబాసాహెబ్ ఆలోచన విధానాన్ని అలవర్చుకొని నిత్యం ఆయన సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో కొంత చైతన్యం తెస్తూ జాతి పట్ల గౌరవంతో అంకితభావంతో పని చేస్తూ తాను పడే కష్టాలు తన పిల్లలు పడకూడదు అని ఉన్నత చదువులు చదివించిన తీరు అమోఘమైనది తాను అనుభవించిన పేదరికం తన పిల్లలు చవిచూడకూడదని ఎంతో కష్టపడి వారి పిల్లల్ని చదివించడంలో రాజీపడని మనిషి అంకితభావంతో కృషిచేసి ఆటో నడుపుతూ పిల్లల చదువులకై ఎవరిని ఎక్కడ ఆశించకుండా తను కష్టాన్ని నమ్ముకుని పిల్లలను ఈ స్థాయికి తీసుకొచ్చిన ధీరుడు తన కుమార్తె నందిని సింగరేణిలో ఓపెన్ క్యాటగిరిలో ఉద్యోగం సాధించి తండ్రికి దగ్గర తనని పేరు తెచ్చుకున్న మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన నందిని కూతురుకి ఉద్యోగం రావడంతో ఆ గ్రామంలో ఆనందం వెల్లువిరిస్తోంది ,తల్లిదండ్రులు వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఎడ్యుకేషనల్ హబ్ గా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**-9 నెలల శ్రమ తోనే పాలమూరు కు ఇంజనీరింగ్ మరియు లా కళాశాల సాధ్యమైంది...**

**మహబూబ్ నగర్. అక్టోబర్ 29. (మన వార్త ప్రతినిధి ) :** ఎడ్యుకేషనల్ హబ్ గా మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంఇఓ కార్యాలయం లో జరిగిన ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు కళాశాలల యాజమాన్యాల తో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సియం నియోజకవర్గం లో ఐటిఐ కళాశాల ను అప్ గ్రేడ్ చేసి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఇప్పుడు మన మహబూబ్ నగర్ పాలమూరు విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటు కోసం అనుమతి ఇచ్చారని అందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాలమూరు విశ్వవిద్యాలయానికి యూజిసి ఫండ్ నుంచి 100 కోట్ల రూపాయలను తెచ్చుటలో మేము పూర్తి స్థాయిలో ఎఫర్ట్స్ పెట్టి 100 కోట్ల రూపాయలు ఫండ్ తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ బాలుర మరియు బాలికల జూనియర్ కళాశాల లో 200 మంది పేద విద్యార్థులకు నీట్ మరియు ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని, ఇక్కడ శిక్షణ పొందే విద్యార్థులు మన పాలమూరు యూనివర్సిటీ లో సాధిస్తారనే నమ్మకం ఉందని ఆయన చెప్పారు. వచ్చే అకాడమిక్ ఇయర్ లోనే ఇంజనీరింగ్ మరియు లా నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతోందని, మన మహబూబ్ నగర్ జిల్లా విద్యార్థులు దూరప్రాంతాలకు పోకుండా ఇంజనీరింగ్ మరియు లా కళాశాల అభ్యసించే వెసులుబాటు కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ కళాశాలలకు ముఖ్యమంత్రి త్వరలో శంకుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు పాలమూరు విశ్వవిద్యాలయం లో ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు , ధన్యవాదాలు తెలియజేసే సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిఇఓ రవీందర్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎంవిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సియంఓ బాలుయాదవ్, ఎఎంఓ శ్రీనివాస్ వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు , ప్రిన్సిపాల్స్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ రాజశేఖర్ కు జాతీయ స్థాయి యంగ్ ఇండియన్ సేవా పురస్కార్




**వేములవాడ అక్టోబర్ 29 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** రాజన్న సిరిసిల్ల జిల్లా కి చెందిన కానిస్టేబుల్ రాజశేఖర్ గౌడ్ కి యంగ్ ఇండియన్ సేవా పురస్కార్ -2024 యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియం లో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధి తెలంగాణా ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ విసి. సజ్జనార్ ఐ పి ఎస్ అందించటం జరిగింది. అని క్లబ్ అధ్యక్షులు జె.బాలు తెలిపారు.ఈ సందర్భంగా జేబి బాలు మాట్లాడుతూ కానిస్టేబుల్ రాజశేఖర్ యువ ఫౌండేషన్ ద్వారా సమాజ సేవ చేస్తూ యువత ను సమాజ సేవలో భాగస్వామ్యం చేస్తూ రక్త శిబిరాలు నిర్వహించడం, యువత ను రక్త దానం వైపు ప్రోత్సహించటం,యువత కు పోలీస్ మరియు ఆర్మీ కోసం ఉచిత ఫిజికల్ శిక్షణ ఇస్తూ, యువత ను సమాజ సేవలో భాగస్వామ్యం చేస్తున్నందుకు గాను ఈ అవార్డు అందిచటం జరిగింది అని తెలిపారు. ఈ సందర్బంగా కానిస్టేబుల్ రాజశేఖర్ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవలు గుర్తించి నాకు ఈ అవార్డు ఇవ్వటం హర్షనీయం అని, తనకు సహకరిస్తున్న ఉన్నతధికారులకు, యువ ఫౌండేషన్ అభ్యర్థుల కు మరియు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియశారు.

## మామిడిపల్లి సీతారాముల ఆలయాన్ని సందర్శించిన ఈవో కె. వినోద్ రెడ్డి...



**వేములవాడ అక్టోబర్ 29 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి స్వామివారి ఆలయానికి దత్తత దేవాలయమైన మామిడిపల్లి శ్రీ సీతారామస్వామివారిని ఈవో కె.వినోద్ రెడ్డి దర్శించుకున్నారు. ముందుగా ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను పర్యిలించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.వారి వెంట ఈ ఈ రాజేష్ డి ఈ మైపాల్ రెడ్డి ఏఈ రామకృష్ణారావు అనుబంధాల దేవాలయ పర్యవేక్షకులు వెంకటరాజు ఇన్స్పెక్టర్ నరేందర్ ఉన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి



**అక్టోబర్29బీ హన్మకొండ, నడికుడ(మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)** యువత రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం పరకాల లో పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పరకాల డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆత్మకూరు సీఐ సంతోష్ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలానికి చెందిన పలువురు యువకులు తరలి వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కిషోర్ కుమార్ ఆత్మకూరు యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేశ్వర్ ఉన్నారు.

## జూడో పోటీలలో బంగారు పతకం సాధించిన మొలంగూర్ విద్యార్థిని



**శంకరపట్నం,అక్టోబర్ 29 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల సాహస్ర గౌడ్ మరోసారి బంగారు పతకం సాధించింది.గ్రామానికి చెందిన గాజుల కుమార్ – పద్మ దంపతుల కూతురు సహస్ర మంగళవారం వరంగల్ లో జరిగిన 68వ రాష్ట్రస్థాయి జూడో పోటీలలో మరో సారి బంగారు పతకం సాధించింది. బంగారు పతాకాన్ని సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రశంసా పత్రం అందజేసి విద్యార్థిని సహస్ర గౌడ్ ను శాలువాతో సన్మానించారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గాజుల సహస్ర గౌడ్ ఇప్పటివరకు నాలుగు సార్లు బంగారు పతకం సాధించింది.బంగారు పతకం సాధించడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# అవినీతి అధికారులను పట్టుకున్న ఏసీబీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 29 ( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇద్దరు అవినీతి అధికారులు అడ్డంగా బుక్కయ్యారు కొత్తగూడెం జిల్లా మెడికల్ కళాశాలలో ఏవో ఖలీల్లుల జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ లంచం తీసుకుంటుండగా మంగళవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు యారో ఔట్సోర్సింగ్ సంస్థ వద్ద జీతాల బిల్లులు చేయుట కొరకు సదరు వ్యక్తులు మూడు లక్షలు డిమాండ్ చేయడం జరిగింది మూడులక్షల లంచం తీసుకుంటుండగా ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం ఏసీబీ డిఎస్పి వై రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## కౌన్సిలర్ సైదులు గౌడ్ సమక్షంలోఒప్పంద పత్రం



**అక్టోబర్ 29 మన వార్త ప్రతిని** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ రోడ్ నెంబర్ 4లో బరిగల సైదమ్మ భర్త లేట్ బరిగల శీను వయస్సు 35. 150 చదరపు గజాల ఇల్లు ఖాళీ స్థలం తన తమ్ముడు అయినా జగినాల సైదులు తండ్రి లేట్ జగినాల అంజయ్య కు అక్షరాల 10 లక్షల రూపాయలకు పెద్దల సమక్షంలో నగదు తీసుకోనీ ఎవరి బలవంతం లేకుండా ఇష్టపూర్తిగా నగదు రూపాయలు తీసుకొని అమ్మడం జరిగింది. ఇందుకుగాను ఈ ఇంటి 150 చదరపు గజాల కల్వకుర్తి మున్సిపాలిటీ టాక్స్ వచ్చే సంవత్సరం 2025 మార్చ్ నెల నాటికి ఎంత టాక్స్ ఉన్న అట్టి డబ్బులను తన రెండు భాగాల స్థలం 150 చదరపు గజాలకు ఎంత టాక్స్ ఉన్న కట్టడం జరుగుతుందని మూడవ భాగంలో తన తమ్ముడికి ఉన్న 75 చదరపు గజాల స్థలానికి తన తమ్ముడు జగినాల టాక్స్ సైదులు కట్టుకోవాలని ప్రస్తుతం మా అమ్మకు వచ్చిన రైతు బంధువులు లక్ష రూపాయలు ఇంటి టాక్స్ కు సంబంధం లేకుండా తీసుకోవడం జరుగుతుందని కావున ఇది తన ఇష్ట ప్రకారం బలవంతం లేకుండా సాక్షుల సమక్షంలో అట్టి లక్ష రూపాయలను ఒప్పందం పత్రం రాపించుకొని చదివి విని అర్థం చేసుకొని తీసుకోవడం జరిగిందని బరిగల సైదమ్మ సంతకం చేసినది నిజం. దీనికి సాక్షులుగాను కౌన్సిలర్ సైదులు గౌడ్.బరిగల పవన్ కుమార్.బరిగల అను. జగినాల మౌనిక తదితరులు ఉన్నారు.

# చంపేస్తున్న స్ట్రీట్ ఫుడ్....



**అక్టోబర్ 29 మన వార్త ప్రతినిధి**
ఈరోజులో ఎక్కడపడితే అక్కడ, ఏదిపడితే అది.లాగించేస్తున్నాం.చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ఇష్టమైన స్నాక్స్ ను ఆరగించేస్తున్నాం అయితే.స్ట్రీట్ ఫుడ్స్ తినడం వల్ల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని హెచ్చరిస్తున్నారు డాక్టర్లు. హైదరాబాద్ లో ఓ మహిళ తనకు ఇష్టమైన మోమోస్ తిని ప్రాణం పోగొట్టుకుంది. అంతకు ముందు షవర్మా తిని చాలా మంది అస్వస్థతకు గురయ్యారు. పానీపూరి.. బహుశా దీన్ని ఇష్టపడని వారు ఉండరేమో. సాయంత్రం అయ్యిందంటే చాలు.కొందరు పానీపూరి బండి వద్ద క్యూ కట్టేస్తుంటారు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరూ అమితంగా ఇష్టపడే పానీ పూరి.స్ట్రీట్ ఫుడ్ లో అత్యంత ప్రమాదకరమైనది వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇందులో డేంజరస్ బ్యాక్టీరియాతో పాటు రసాయనాలు కూడా ఉంటాయని అంటున్నారు. అంతేకాదు పానీపూరిలో ఉపయోగించే వడకట్టని నీరు వల్ల కలరా బారిన పడే ప్రమాదం ఉందని అంటున్నారు. కొన్నిసార్లు మసాలా నీటిలో ఉపయోగించే సింథటిక్ రంగులు కూడా మన ఆరోగ్యంపై పెను ప్రభావం చూపిస్తాయి. పానీపూరి వల్ల గుండె జబ్బులు, ఇమ్యూనిటీ డిజార్డర్స్ వంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

## ములుగు రోడ్డు వద్ద వెలిసిన పెద్దమ్మతల్లి విగ్రహానికి ప్రత్యేక పూజలు

# నిర్వహించిన ముదిరాజ్ మహా సభ నాయకులు



**వరంగల్ అక్టోబర్ 29(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**వరంగల్ నగరంలోని ఇండస్ట్రియల్ ప్రాంతం ములుగు రోడ్డు వద్ద తవ్వకాల్లో వెలిసిన పెద్దమ్మతల్లి విగ్రహానికి పూజలు నిర్వహించి అనంతరం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ మురియు పులి రజినీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ నగరంలో పెద్దమ్మ తల్లి విగ్రహం వెలవడం సంతోషదాయకమని,ముదిరాజుల కుల దైవం దర్శనీయడం యావత్ తెలంగాణ ముదిరాజ్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ భూమిలో వెలిసిన అమ్మవారికి ఆ ప్రాంతంలోనే గుడి నిర్మించాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నారని, వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించి గుడి నిర్మాణం కి సహకరించాలని ఆ ప్రాంతంలోనే పెద్ద గుడి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు, అంతేకాకుండా దాదాపు 1000 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో గుడి ఉండేదని ఆనాటి పూర్వికులు చెబుతూ ఉండేవారని, పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో ఆనాడే పెద్దమ్మ తల్లి కి శ్రావణ మాసంలో పూజలు నిర్వహించే వారని, ఈ ప్రాంతంలో గుడి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు చోపరి సోమయ్య, కోరబోయిన రవి, భయ్యా శోభన్, పులి మధుసూదన్, రాజేష్, వేణు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హెూరాహెూరీగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు లీగ్ దశలో కొనసాగుతున్న పోటీలు



**భద్రాద్రికొత్తగూడెం అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి)** రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పిఎస్ఆర్ ట్రస్ట్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండోరోజు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో హెూరాహెూరీగా మంగళవారం కొనసాగాయి. లీగ్ దశలో పాల్గొన్న ప్రతి జట్టు నువ్వా నేనా అన్నట్టు తలపడుతూ, విజయం దిశగా ముందుకు సాగాయి. ప్రముఖ క్రీడాకారుల జట్లు క్రీడా అభిమానులను ఆకట్టుకున్నాయి. ఆట ప్రారంభం దశలో నాలుగు జట్లు తలపడ్డాయి.రెండో రోజు మొదటి దశ కబడ్డీ పోటీలు పురుషుల లీగ్ విభాగంలో మెదక్ వర్సెస్ హైదరాబాద్ జట్లు తలపడగా, మెదక్ 37 పాయింట్లు , హైదరాబాద్ జట్టు 24 సాధించగా,మెదక్ 13 పాయింట్ల తేడాతో హైదరాబాద్ జట్టుపై విజయం సాధించింది . మరొక పురుషుల పోటీలో రంగారెడ్డి వర్సెస్ వరంగల్ పోటీ పడగ రంగారెడ్డి 45 పాయింట్లు, వరంగల్ 21 పాయింట్లు సాధించగా 24 పాయింట్ల తేడాతో వరంగల్ పై రంగారెడ్డి విజయం సాధించింది. మహిళా విభాగంలో రంగారెడ్డి వర్సెస్ మెదక్ జట్లు తలపడగా రంగారెడ్డి 45, మెదక్ 8 పాయింట్లు సాధించగా 37 పాయింట్లు తేడాతో మెదక్ జట్టుపై రంగారెడ్డి విజయం సాధించారు. మరొక పోటీలో హైదరాబాద్ వర్సెస్ నల్గొండ జట్లు తలపడగా హైదరాబాద్ 32 , నల్గొండ 59 పాయింట్లు సాధించారు . 27 పాయింట్లు తేడాతో హైదరాబాద్ జట్టుపై నల్గొండ గెలుపొందింది. ఈ క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులను మరియు క్రీడా అభిమానులను ఆకర్షించే విధంగా గ్రూప్ డాన్స్ ప్రోగ్రాంలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ పోటీలను తిలకించడానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఊకంటి గోపాలరావు, రజాక్, కబడ్డీ పోటీలను తిలకించారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తూ..విద్యార్థులను ఇబ్బంది పెడుతూ..



**– హసన్ పర్తి మండల పరిధిలో ఓ ప్రైవేట్ స్కూల్ ఆరాచకం...**
**– మొద్దు నిద్ర లో మండల విద్యాధికారి...**

**హసన్ పర్తి అక్టోబర్ 29(మనవార్త ప్రతినిధి):** ప్రభుత్వ నియమాలు ఎలా ఉన్నా మాకేంది లే అనే ఒక ప్రైవేట్ పాఠశాలయాజమాన్యం తీరు చూస్తే హసన్ పర్తి మండల విద్యాధికారి పని తీరు ఏ విధంగా ఉందొ అర్థం అవుతుంది. హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని ఎర్రగట్టు గుట్ట ప్రాంతం లో ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా తల్లిదండ్రుల నుండి అధికంగా ఫీజులు మాత్రం వసూలు చేస్తున్నారు. అసలు ఆ ప్రైవేట్ స్కూల్ పేరు ఏంటి..?? అసలు కథ ఏంటి రేపటి మీ మన వార్త దిన పత్రికలో..

# తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 29 (మనవార్త ప్రతినిధి)** తిరుమలాయపాలెం మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్.రైతులు తీసుకొచ్చిన పత్తి లో కోత విధిస్తే సహించబోము, వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తాం, ఈసంవత్సరం అధిక వర్షాలతో పత్తి పంట నష్ట పోయారు, రెండు లక్షల ఎకరాల్లో 20 టన్నుల పంట ఉత్పత్తి అవుతుంది తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసాం.మద్దతు ధర ఇవ్వడం తో పాటు 12 శాతం ఉండే విధంగా చూసుకోవాలి. ఇది రైతుల పక్షపాత ప్రభుత్వం, రైతుకు ఎక్కడ ఇబ్బంది కలగొద్దని విప్లవాత్మక మార్పులు చేసాం, ఇప్పటికే 18వేల కోట్ల రుణమాఫీ చేసాం.రుణమాఫీ పై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నారు, అర్హులైన రైతులందరికీ తల తాకట్టు పెట్టైన రుణమాఫీ చేస్తాం, డిసెంబర్ లోపే 13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాంఅర్హులైన పేదలకు అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం, ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇల్లు కట్టిచారో ఇప్పుడు కూడా అలాగే ఇస్తాంవరికి సన్నరకం వడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పాము,ఇవ్వబోతున్నమ్ ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకుపోవాలి, సీసీఐ నామ్స్ ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి, ఒక్క కేజీ తరుగు తీయొద్దు, కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలిరైతులు పిర్యాదు చేస్తే అధికారులమీద చర్యలు తీసుకుంటాం, రైతులకు ఎక్కడ నష్టం కలుగకుండా చూడాలి, రైతుల అవసరం, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత మనపై ఉంది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు అమలు చేయాలి..

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి...**

**జమ్మికుంట, అక్టోబర్ 29( మన వార్త ప్రతినిధి):**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని, అమలు చేసేవరకు ప్రజల పక్షాన సిపిఎం శ్రేణులు ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసు దేవ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున సిపిఎం జమ్మికుంట మండల మూడవ మహాసభల సందర్భంగా మోత్కులగూడెం చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదుగా వర్తక సంఘం భవనం వరకు ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. మహాసభల సూచికగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు కొప్పుల శంకర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రతినిధుల సభ జరిగింది. ముందుగా ఇటీవల మృతి చెందిన పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈమహాసభకు బాసిర సంపత్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై టాక్సీలు పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా పెరిగాయన్నారు. దేశభక్తి పేరుతో దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నేషనల్ మోనిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేశారని అన్నారు.పెట్రోల్ డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు,మహిళల రక్షణ కోసం సమగ్రమైన చట్టాలు రూపొందించాలని, బాధితులకు న్యాయం జరిగేంత వరకు అన్ని విధాల సహాయం అందించాలన్నారు. ఇల్లంతకుంట ప్రజా సంఘాల కన్వీనర్ చెలుపూరి రాములు, మండల నాయకులు రావుల ఓదెలు, బైరం సమ్మయ్య, గడ్డం శోభన్,వడ్లూరి కిషోర్, చల్ల కుమార్, రామస్వామి, క్రాంతి, ఖలీల్ పాషా, ప్రసాద్, పోచయ్య, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.